إدارة أوقاف
صالح عبدالعزيز الراجحي

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీమ్
నహ్మదుహూ-వ-నుసల్లీ-అలా-రసూలిహిల్ కరీమ్

ప్రవక్త గారి నలువది ఉపదేశరత్నములు

# ఇస్లామీ షాదీ

అనువక్త
మౌలానా ఖారీ సయ్యిద్ నసారుల్లా:ఖా

مطبعة دار طيبة - الرياض - ت: ٤٢٨٣٨٤٠

GIFT NOT FOR SALE

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీమ్
నహ్మదుహూ-వ-నుసల్లీ-అలా-రసూలిహిల్ కరీమ్

ప్రవక్త గారి నలువది ఉపదేశరత్నములు

# ఇస్లామీ షాదీ

అనువక్త

మౌలానా ఖారీ సయ్యిద్ నూరుల్లాఃఖా

# వివాహోపన్యాసము

మసీదునందు వివాహ కార్యము జరుపుట ప్రీతికరము. ప్రవక్తగారు మసీదులందు మీ మీ వివాహ కార్యక్రమములను జరుపుకొనుడని యాజ్ఞాపించియున్నారు.

వివాహోపన్యాసము :- సమస్త స్తోత్రములు దేవునకే తగును. అతనిని మేము స్తుతించుచున్నాము. అతని సహాయమునే కోరుచున్నాము. అతనినే పాపక్షమాపణ నర్థించుచున్నాము. అతనిని విశ్వసించుచున్నాము. (సమస్తకార్యములందు) అతనిపై దృఢవిశ్వాసముంచి యున్నాము. మా ఇంద్రియముల చెడుగులనుండి, చెడు కార్యములనుండి అతని శరణుచొచ్చుచున్నాము. ఎవరికి అతఁడు సన్మార్గము చూపునో వానినెవఁడును దుర్మార్గమున ప్రవేశపెట్టఁజాలఁడు. మఱెవ్వనికి దుర్మార్గము చూపునో అతనికి సన్మార్గమును ఎవఁడును చూపింపఁజాలడు అతఁడుతప్ప ఇతరుఁడు పూజ్యుఁడు లేడు. హజరత్ ముహమ్మద్ ప్రవక్తలని మేము సాక్ష్యమొసఁగుచున్నాము. (మిష్కాత్)

1) ఓ జనులారా ! మిమ్ము ఒకయాత్మనుండి పుట్టించి దానినుండి దానిజతను పుట్టించి ఆజతవలన అనేక స్త్రీ-పురుషులను వ్యాపింపఁజేసిన మీ ప్రభువునకు భయపడుఁడు. మరియు మీరు ఎవనిపేర ఒకరినొకరు ప్రశ్నించికొందురో ఆ దేవునకు భయపడుఁడు. మరియు బంధుత్వ విషయమును గూర్చి జాగ్రత్తగా నుండుడు. నిశ్చయముగ దేవుఁడు మిమ్ము కనిపెట్టి యున్నాఁడు.

2) ఖురానెషరీఫ్ సూరెయెనిసా ప్రథమ వాక్యము :-

ఓ విశ్వాసులారా! మీరు దేవునకు భయపడవలసిన విధముగ భయపడుడు. మీరు ముస్లిములుగానే మృతినందవలయును.
(ఖురానెషరీఫ్ కాండము 4 వాక్యము 102)

3) ఓ విశ్వాసులారా! మీరు దేవునకు భయపడుడు. మఱి సరియైన పలుకు పలుకుడు. దేవుడు మీ కర్మలను అంగీకరించును. పాపములను క్షమించును. ఎవడు దేవునకును అతని ప్రవక్తకును అధీనుడై యుండునో అతడు గొప్ప విజయమును పొందును.

(కాండము 22 సూరయె అహ్‌జాబ్ రుకూ అంతిమవాక్యము)

హదీసులు ( ప్రవక్తగారి పవిత్రములగు పలుకులు )

1) వివాహమాడుట నా యాచరణ. నా యాచరణమునకు అవిధేయుడైనవాడు నా అనుచరులందు లేడు.

2) అబ్దుల్లాః ఇబ్నెమస్‌ఊదు (రజి) గారు ఇట్లు తెల్పిరి. ఓ యువకులారా! మీరు పెండ్లియాడు శక్తియున్నయెడల తప్పక ఆకార్యము నాచరింపుడు. వివాహము కంటిచూపులను పాపకార్యమునుండి మర్మాంగమును చెడుగులనుండి కాపాడును. వివాహమాడు శక్తిలేకున్నచో ఉపవాసముండవలయును. ఇది యువకునకు డాలు వంటిది. (శత్రువునుండి డాలు కాపాడినట్లు ఉపవాసము సైతాను కీడునుండి కాపాడును.)

3) హాజరత్ అనస్ (రజి) గారు ఇట్లు తెల్పిరి:- ఏదైవ భక్తుడు బాహ్య, ఆధ్యాత్మిక పరిశుభ్రత కలిగి దైవదర్శన

మొనర్పు నభిలషించునో అతఁడు స్వాతంత్ర్యవతి గుణవతియు నగు కన్యను పెండ్లియాడవలయును. (మిష్కాత్)

4) పుణ్యాత్ముఁడు దైవభక్తుడు వివాహమాడిన యెడల అతని యర్థధర్మము పూర్తియగును. (మిష్కాత్)

పై వివరింపఁబడిన వివాహోపన్యాసమిచ్చిన తరువాత అంగీకారము (ఈజాబు ఖుబూల్) ఈ క్రింది విధముగ చేయింపవలయును

"ఓ పెండ్లికొడుకా (పేరెత్తిపిల్చి) ఫలాని యువతిని, ఫలాని సాహెబ్ కుమారితను ఫలాని సాహెబ్ వకాలతుద్వారా యిన్ని రూపాయల మహారుతో ఈ ఇద్దఱు సాహెబుల సాక్ష్యముతో నీ నికాహ్‌ను (వివాహ బంధనము) ఒనరించుచున్నాను. నీవు అంగీకరించితివా? అని నికాహ్ చేయించువారు అడుగుదురు. అపుడు వరుఁడు నేను అంగీకరించితిని అని మూడుమార్లు ప్రశ్నించినందులకు మూడుమార్లు సమాధానమొసఁగబడును. ఆ పలికినది సాక్షులయెదుట సభయందు ఎత్తుగొంతుతో వినబడునట్లు పెండ్లికొడుకే పలుకవలయును. అటుతర్వాత ఖర్జూరపు పండ్లు, బాదముకాయలు వగైరాలు వెదజల్లుదురు.

## వధూవరుల కొఱకు దుఆ

వారి పరస్పర ప్రేమ, సౌఖ్యము అభ్యుదయము, మంచి సంతానము, ప్రవర్తన సదాచారమునకు విధేయత, ఇహపర లోకముల శుభముకొఱకు దేవుని ప్రార్థించి దుఆ చేసి యాశీర్వదింపవలయును. వధూవరులను ఈ క్రింది విధముగ

నాశీర్వదించవలయును "ఓ అల్లాః దంపతుల పరస్పర ప్రేమ వృద్ధినందుగాక! ఓ పెండ్లికొడుకా! నీకొఱకు దేవుడు శుభములను అనుగ్రహములను ఒసంగుగాక"

స్త్రీ - పురుషునకు ఒక పరీక్ష వంటిది.

వారి యెడల ఎట్లు ప్రవర్తింపవలయును.

తన భార్యకు తోడ్పడునట్టి భర్తకు అల్లాహుతఆలా తాను సహాయపడును. ధనవంతురాలగు స్త్రీలను పెండ్లాడ నిచ్ఛగించిన పేదవారలకు హాని కలుగును. ధనమును చూడరాదు, ధర్మాచరణమును చూడవలయును స్త్రీపట్ల భర్త విధేయత వహించిన పరస్పర ప్రేమ వృద్ధినందును. బలవంతముగ తీసికొనక చేసికొన్న పెండ్లియే శుభకరము ఐనది. అప్పులపాలయి వివాహమాడక తనశక్తికొలది ఈ పుణ్యకార్యమును నెఱవేర్పవలయును.

### వివాహమువలన లాభములు

1) ధర్మశాస్త్ర నియమానుసారముగ స్త్రీ పురుషునకు భార్యగ సభ యెదుట, సాక్షుల యెదుట అంగీకార ప్రకటనమునకే నికాహ్ అని పేరు. ఇట్లు చేయక ఇష్టానుసారముగ స్త్రీ - పురుషులకు పరస్పర ప్రేమ కలిగిన సమాజమునందు నాగరికతకు, సంస్కారమునకు కష్టనష్టములు కలుగును. విపత్తులు సంభవించును. మానవుడు ఒక జంతువునకు సమానమగును.

వివాహము స్త్రీ-పురుషులకు ఒక పవిత్ర ప్రేమబంధనము సంతానప్రియతకు నెలవు తల్లి-దండ్రులు, అత్త-మామలు,

పుత్ర-పుత్రికలు, బావ బావమఱుదులు మొదలగు బంధుత్వపు టల్లికకు కారణము వివాహప్రభావమే. వివాహమే లేకున్నచో కుటుంబము, బంధుత్వము ఏదియునుండదు. అధర్మప్రేమకు బాధ్యతయుండదు, జగడములు, అల్లరులు, శత్రుత్వములు, మానవ హత్యలు వుండును ధర్మశాస్త్రబద్ధ వివాహమునందు దేవునకు విధేయత, పరాత్పరుని ప్రేమ, అభ్యుదయము, శుభము మొదలగు పలువిధములగు మేళ్లు గలవు. (మానవ నాగరికతకు మూలము వివాహబంధనమే)

2) వివాహబంధము వధూవరులకు శరీరారోగ్యమును కలిగించును. డాక్టరులు, వైద్యులు కొన్ని వ్యాధులకు వివాహమే మందు అని సలహానిచ్చుట మనము విని, చూచి యున్నాము. వారి సలహాల ననుసరించినవారు ఆ చికిత్సల నాచరించి లాభపడియున్నారు.

3) వివాహము వధూవరుల సౌందర్యమును వృద్ధిపరచును.

4) మనస్సునకు శాంతి హృదయమునకు ఆనందమును గల్గించును.

5) పురుషుని సోమరితనమును వివాహము దూరపరచును.

6) వివాహము సమాజమును వృద్ధికి గొనిపోవును.

7) అతిథి మర్యాదలను చక్కగా ప్రకటపఱచును.

8) బంధువులకు వారసత్వమును కలిగించును.

9) వివాహము స్త్రీ-పురుషులను పాపములనుండి తొలగించును,

10) సమాజమునందు, బంధుమిత్రులయందు శ్రద్ధాప్రేమల ప్రకటించును.

11) పరాత్పరుని సహాయమునకు తోడ్పడును.

12) ఇంద్రియ దుష్కాంక్షలను దూరపరచును.

13) ప్రవక్తగారి విశ్వాసుల సంఖ్యను వృద్ధిపరచును.

14) జీవిత విధానములు చక్కబడును.

15) మంచి సంతానము కలుగును.

16) బాల్యమునందు మరణించిన సంతానము పరమందు తలిదండ్రుల ముక్తికి, స్వర్గప్రవేశమునకు కారణమగును స్వర్గద్వారములగుండా బాలబాలికలు లోపలికి ప్రవేశింపుమని దైవాజ్ఞయగును. పసిబిడ్డలు కన్నీరుగార్చుచు దేవుని ఇట్లు ప్రార్థింతురు.

"ఓ పరాత్పరుఁడా ! మేము మా తలిదండ్రులను విడిచి ఎట్లు స్వర్గమునందు ప్రవేశింపఁగలము"

పరాత్పరుఁడు — వారు పాపాత్ములు. వారికి ప్రవేశము ఎట్లు లభించును.

పసిపిల్లలు:- దయాళూ ! క్షమాదాతా ! నీవు పలికినది సత్యము. నీవు క్షమాపణను ప్రేమించువాఁడవు, వారిని క్షమింపుము, వారి చేతివ్రేళ్ళను పట్టుకొని స్వర్గమున ప్రవేశింతుము.

పసినిసుగుల నేత్రములనుండి ఒలుకుచున్న కన్నీటి బిందువులను చూచి దయాసముద్రుని కరుణపొంగును. అందువలన బాలబాలికల సిఫారసును అంగీకరించి వారి తలిదండ్రుల పాపములను క్షమించును. అపుడు బాలబాలికలు తలిదండ్రుల వ్రేళ్ళను పట్టుకొని స్వర్గముల యందున్న భవనములలోనికి ప్రవేశింతురు అని ప్రవక్తగారు ఉపదేశించియున్నారు.

17) వివాహము ప్రవక్తల సదాచారము, ముఖ్యముగ హజ్రత్ మహమ్మదుగారి సున్నతు.

"వివాహమాడు, సంతానమును వృద్ధిపఱుపుము సమస్త ప్రపక్తల అనుచరులకంటె నా యనుచరుల యొక్క సంఖ్యాధిక్యతను చూచి నేను దేవుని సన్నిధానమందు ఒభిమాన పడుదును" అని ప్రవక్తగారు ఉపదేశించిరి

18) వివాహమాడుట (నికాహ్ చేసికొనుట) ఐచ్ఛికమగు (నఫిల్) నమాజుకంటె మిక్కిలి మంచికార్యమని కొందఱు ఇస్లాము ధర్మశాస్త్ర విద్వాంసులు అభిప్రాయపడిరి.

19) వివాహమాడక మరణించుట అనిష్టకర (మక్రూహ్) కార్యమని కొందఱు విద్వాంసులు అభిప్రాయపడిరి.

20) సంతానము తలిదండ్రులకొఱకు దుఆ చేసినవారికి పాపక్షమాపణయు, ముక్తియు, స్వర్గప్రవేశమును, ఉత్తమపదవులు పరమునందు [illegible]ను.

21) మోహము అనునది సైతాను సాధనములందు ఒకటి వివాహము దానినుండి మానవుని కాపాడును

22) వివాహితుడు వ్యభిచారమునకు దూరముగనుండును.

23) ప్రవక్తగారికి ధర్మపత్నులయందు అధిక ప్రీతి "ప్రాపంచిక వస్తువులయందు ముఖ్యముగ నాకు మూడు వస్తువులు చాల ప్రియమైనవి 1) సువాసన 2) స్త్రీ 3) నేత్రములకు చల్లదనము ఒసగు దైవప్రార్థన అనగా నమాజు" అని ప్రవక్తగారు ఉపదేశించిరి.

24) దైవనామస్మరణయందు లగ్నమగు నాలుక, దేవునకు కృతజ్ఞతసలుపు హృదయము, పతివ్రతయగు వనిత మానవుని కొరకు దేవుడొసగిన గొప్పప్రసాదము అని ప్రవక్తగారు వుపదేశించియున్నారు.

25) మర్మాంగములను, దృష్టిని, హృదయమును చెడుతలంపుల చెడుగుల, చెడుకార్యములనుండి నికాహ్ కాపాడును.

26) ఒకమారు ప్రవక్తగారు ఇట్లు దుఆ సల్పిరి:—

ఓ పరాత్పరా! నన్ను నా చెవులయొక్కయు, కనులయొక్కయు, హృదయము యొక్కయు చెడుగుల నుండి కాపాడుము. నాకు మనశ్శుద్ధిని గలిగింపుము. నా మర్మాంగముల వలని కీడునుండి కాపాడుము

వివాహము ఇట్టి పలువిధములగు అశుభములనుండి రక్షణ కలుగును.

27) వివాహమువలన వధూవరులకు హృదయశుద్ధి కలుగును. పర స్త్రీని హఠాత్తుగా చూచినపుడు బహుశః చెడ్డ తలంపు పుట్టవచ్చును. అపుడట్టితలంపును పోనాడి తన గృహిణితోఁ గలియవలయును. అని ప్రవక్తగారు ఉపదేశించిరి.

28) ఓ మా ప్రభువా ! మాకు ఇహమునందును, పరమందును మేలునొసంగుము. మమ్ము నరకబాధనుండి తొలఁగింపుము.

"రబ్బనా–అతినా–ఫిద్దున్యా–హసనతన్–వ–ఫిల్

అఖిరతి–హసనతః. వఖిన–అజాబన్నార్–"

ఇహమునందలి మేలు అనగా సౌభాగ్యవతి (భార్య)

29) పెండ్లాడ వలయును, అధిక సంతానవంతుడు కావలయును. ఆ యాలుబిడ్డల సేవచేయవలయును-అట్టివాడే దేవుని ప్రేమించువాడని ప్రవక్తగారు ఉపదేశించిరి.

30) వివాహమాడి తన కుటుంబమునకై ఖర్చు చేయుట వలన దానము చేసినంత పుణ్యము లభించును.

31) వివాహమాడి, దైవప్రార్థనము ఒనర్చుచు పేద రికమునందు అలుబిడ్డలకు సౌకర్యమును కలిగించుచు, దేవుని భక్తునిపై చాడీలు చెప్పనివాఁడు స్వర్గమునందు నా వెంట నుండును. అని ప్రవక్తగారు తెల్పియున్నారు.

## ఒక విచిత్ర సుందర వివాహ సత్యగాథ

హజరత్ సయీద్ ఇబ్నెముసయ్యిబ్ (రజి) గారు గొప్ప తాబయీ, హదీసు విద్వాంసులు. వారి ధర్మప్రచార ఉపన్యాసములయందు పెక్కుమంది పాల్గొనుచుండిరి. అబ్దుల్లాః ఇబ్నె వదాఅ, అనునొక యువకుఁడు ప్రతిదినము వారి గోష్ఠి లోనికి హాజరు అగుచుండెను ఒకపుడు కొన్నాళ్ళదనుక అతఁడు గోష్ఠికి రాక ఒకనాడు వచ్చెను సయీద్ ఇబ్నె ముసయ్యిబ్ అతఁడు అట్లు రాకయుండుటకు కారణమడిగిరి. అందులకతఁడు అతి దుఃఖమున నిట్లనియె. అయ్యా! నాధర్మ పత్ని గతించినది. గృహ కార్యభారమువలన నాకు తీరకయె లేకుండినది.

సయీద్ గారు : ఓయీ ! నీవు నీ భార్యమరణ వృత్తాంతము నాకు ఎందులకు తెల్పలేదు. నేను సలాతెజనాజా (శవపాప క్షమాపణ ప్రార్థన) యందు పాల్గొనియుందును గదా !

అబ్దుల్లాః : అయ్యా ! నేను దుఃఖమువలన తమ విషయమునే బొత్తిగా మఱచితిని క్షమింపుడు

సయీద్: నీవు రెండవవివాహము ఎందులకు చేసికొనకూడదు.

అబ్దుల్లాః: అయ్యా! నేను బీదవాఁడను. నా సంపాదనమా! దినమునకు రెండు మూడణాలకంటె అధికముగా లేదు,

నా పేదరికమును గ్రహించి ఎవరును తమ బిడ్డలను
నా కిచ్చుటకు ఇష్టపడరు.

సయీద్: ఓ ప్రియ పరాత్పరభక్తుడా! నాకు ఒక్క కూతురున్నది. ఆమెను నీకు ఒసంగి పెండ్లిచేయుదును.

అబ్దుల్లా: సయీదుగారి సలహాను అంగీకరించెను ఆ సభయందే యిద్దరు సభ్యులను సాక్షులనుగా ఏర్పాటుచేసి ప్రవక్తగారి యాచార ప్రకారము పెండ్లి ఉపన్యాసమును (సూక్తములను) తామే పఠించి కొద్దిగ మహరును నియమించి (ఈజాబు ఖుబూల్) అంగీకారము చేయించి వివాహము జరిపించిరి.

అబ్దుల్లా: తన హృదయమున నిట్లు తలంచెను:—
"ఎంతటి భాగ్యవంతుడను నాది గొప్ప అదృష్టము ఈదైవ భక్తులు గొప్ప మహనీయులు. సర్వసాధారణముగా అకస్మాత్తుగా నాకు పెండ్లిగావించిరి. నాకడ రూపాయలు లేవు. నేను వధువుకొరకు ఎట్టి వస్తువులను సమకూర్చు జాలను అప్పు తీసికొనవలయునా!

సాయంకాలము ఐనది ఆదినము అబ్దుల్లా: ఉపవాసముండెను. సూర్యాస్తమయము తరువాత ఉపవాస వర్జనము (ఇఫ్తార్) చేసి మగ్రిబ్ ప్రార్థన ముగించుకొని యింటికిపోయి దీపము వెలిగించి కూరలేని చప్పని రొట్టెను జైతూన్ నూనెలో నద్దుకొని భుజించుచుండెను ఇంతలో ద్వారమును ఎవరో ధ్వనింపజేసిరి. అనగా తలుపుదట్టి పిలిచిరి. బయటకు పోగా హజరత్ సయీదుగారు నిలబడియుండిరి. పరస్పర నమస్కా

రములు. ముసాఫహాలు, కుశలప్రశ్నల మర్యాదలు సాగి పోయినవి.

అబ్దుల్లాః: అయ్యా! తమరు ఎందులకు శ్రమవహించితిరి. ఆజ్ఞాపించియున్న నేనే స్వాములవారి పాదసన్నిధికివత్తునుగదా!

సయీద్ గారు: నారాకయే ముఖ్యవసరము నీవు పెండ్లియాడితివి, నేను నీవధువును నావెంట పిలుచుకొని వచ్చితిని నేనునీకు అప్పగింపవలయును గదా ! అట్లుపలికి తమ పుత్రికకు గృహ ప్రవేశము జరిగించి వాకిలివిమూసి వెడలిపోయిరి. అపుడు అబ్దుల్లాః ఆరొట్టెముక్కను, జైతూను నూనెను ఒకప్రక్కగా బెట్టి యింటిమిద్దెపైనెక్కి తన కుటుంబ బంధుమిత్రులకు జరిగిన వృత్తాంతమంతయు వివరముగ తెలిపిరి. తల్లి, తదితర బంధువులు ఈ వివాహ విషయమును వినిఆశ్చర్య చకితులైరి.

బంధుగులు: నాయనా ! పెండ్లికూతురు ఇప్పుడు ఇంట నున్నదా !

అబ్దుల్లాః: అవును, ఉన్నదండీ

తల్లి : ప్రియకుమారా ! మూడుదినముల వఱకు నీవు ఓర్పు వహింపుము నేను పెండ్లికూతురును చక్కగ అలంకరింతును.

మూడుదినములు గడచిన తరువాత అబ్దుల్లాః (పెండ్లికూతురు) వధువునుచూచెను. సౌందర్యవతి హాజరత్ సయీద్ గారు ఒక నెలవఱకు అతని యింటికి పోలేదు, అబ్దుల్లాః కూడ మామగారి యింటికిపోలేదు. ఒక్క

మాసము గడచిన తర్వాత అల్లుడు మామగారిని దర్శించెను. ఉపన్యాస సభ సాగుచుండెను. సభ ముగిసిన తర్వాత పరస్పర కుశల ప్రశ్నముల యనంతరము మామగారు అల్లునితో నీ ధర్మపత్ని యోగక్షేమ మెటులున్నదనిరి.

అబ్దుల్లాః : స్వామీ! ఆమె యుత్తమురాలు ఖురానె మజీదు కంఠపాఠ మొనర్చినయామె, ప్రవక్తగారి ఆచరణ ములకు విధేయురాలు భర్తయొక్క వాక్కులను చక్కగ తెలిసికొనిన వివేకవతి. మిత్రులాంద్రు ఆమె ప్రవర్తనకు సంతుష్టినందుదురు శత్రువులు ఈనువహింతురు.

సయీద్ గారు: నీకు ఇష్టముగాని కార్యమే దేని గావించిన కఱ్ఱతో శిక్షించి సవరింపుము.

ఇట్లు సమక్షసంభాషణ జరిగిన పిదప అబ్దుల్లాః తన యింటికి మఱలిపోయెను, ఒకవ్యక్తి గృహమునకు వచ్చి రెండు వేల దిరములు వారుపంపినట్లు తెలిపి కానుకగ అబ్దుల్లాః కిచ్చి పోయెను.

హజరత్ సయీదుగారి పుత్రికను ఆకాలపుశాసకుడైన పాదుషా అబ్దుల్ మలిక్ ఇబ్నె మర్వాన్ తనకుమారుడగు వలీదునకిచ్చి పెండ్లిజరిగింపుమని సందేశము నంపెను.

కాని వారు ఆ సందేశమును అంగీకరింపలేదు అందు లకు పాదుషా కోపపడి హజరత్ సయీదుగారిని తన దర్బారు నకు పిల్పించి ఆస్థానసభ్యుల సమక్షమున వారిని అవమాన పరచుటకు నూరు కొరడా దెబ్బలను కొట్టించెను మఱియు ముమ్మరమగు ఆ చలికాలమున ఒక చల్లని నీటికడవను వారిపై క్రుమ్మరింపించెను.

హజరత్ సయీదుగారు యువరాజును, అధికారమును, ధనమును, ఐశ్వర్యమును, రాజవంశమును, ప్రాపంచిక సుఖ సౌఖ్యవిలాసములను చూడలేదు. పేదరికము నందున్నను దైవభక్తి, నిర్మలహృదయముగల యువకునిచూచి తమకు అల్లునిగా ఎన్నుకొనిరి. ఈ మహానీయుల ఈజీవితవృత్తాంతము మనకు ఆదర్శము. గుణపాఠము మనకు పెండ్లిండ్లలో దైవభక్తుల నాదరించుచున్నామా! ఇది శోచనీయము (ఫజాయిలె జిక్ర్)

కథ

ఒక దైవభక్తునకు వివాహమాడుమని ప్రజలు సలహానొసంగుచుండిరి. వారు ప్రజల సలహాను తిరస్కరించుచుండిరి. ఒకరాత్రి వారు గాఢముగ నిద్రించి మేలుకొన్న తర్వాత నా పెండ్లిచేయింపుడు అని స్నేహితులను అర్థింపసాగిరి. కొన్ని దినములకు వివాహముకూడ జరిగినది. మొదట పెండ్లిని తిరస్కరించి మరల వివాహమాడుట కిష్టపడుట ఎందులకు జరిగినది, అని ప్రజలు వారిని అడిగిరి. అందులకు వారిట్లు సమాధానమిడిరి.

'దేవుడు నాకు ఒక కుమారుని ప్రసాదించును. అతడు బాల్యమునందే మృతుడగును. ఆ చనిపోయిన బాలుడు పరముందు నా పాపక్షమాపణకు, ముక్తికి, స్వర్గప్రవేశమునకు కారకుడగునుకాబోలు. నేను స్వప్నమునందు ప్రళయమును చూచితిని. సమస్తప్రజలు అల్లాహుతఆలా దర్బారునందు నిలబడియున్నారు. వారియందు నేను కూడ నిలబడియే యున్నాను అధిక దాహముతో ప్రజలు బాధపడుచున్నారు.

కొందరు శిశువులు తమ తలలపై జ్యోతిని పెట్టుకొని చేతు లందు బంగారు వెండిపాత్రలను తీసికొని కొందఱికి చల్లని నీటిని త్రాపుచున్నారు. కొందఱిని విడిచిపెట్టుచున్నారు, ఒకడు అధిక బాధకు, దప్పికి తాళలేక ఒక బాలుని పిలిచి నాకు ఒక చల్లనినీటి పాత్రను ఇమ్మని వేడెను. ఆ బాలుఁడందులకు నేను నీ కుమారుఁడను గాను పుత్రుల తమ తలిదండ్రులకు నీరు త్రాపుచున్నారు. "అబ్బాయీ! నీవు ఎవఁడవు అని నేను ప్రశ్నించితిని అందులకతఁడు నేను ప్రవక్తగారిని విశ్వసించు వారి కుమారుఁడను. నేను బాల్యము నందే స్వర్గస్థుడనై యున్నాను.

"వమాతౌ ఖద్దిమూ లిఅంఫుసికుమ్, మిన్ ఖైరిన్ తజిదూహు ఇందల్లాహి"

మఱి మీరు ఏ మేలు చేసి ముందుగా మీ కొఱకు పంపు కొందురో యద్దానిని మీరు దేవునియొద్ద పొందుదురు. పసి పిల్లలు స్వర్గమునందు ప్రవేశించుటకూడ ఒక భావము.

## వివాహమాడిన జీవితమునుగూర్చి ప్రవక్తగారి కొన్ని యుపదేశములు

(1) తనభర్తతో గర్భవతియైన యువతికి, దైవప్రీతిని సంపా దించు నుద్దేశముతో ఉపవాసముండి రాత్రి జాగరణము నొనర్చి భగవంతుని ప్రార్థనలు చేసినంత పుణ్యమబ్బును.

(2) పసిబిడ్డ జన్మించిన తర్వాత తల్లిపాలుఒక గ్రుక్కెడు త్రాగిన తల్లికి ఒక పుణ్యకార్యఫలము లభించును.

(3) రాత్రియందు పిల్లలు ఏడ్చుచు తలిదండ్రులకు నిద్ర లేకుండ చేసిన, వారు తమ సంతాన సేవ చేసి మేలుగొనియున్న వారికి 70 మంది బానిసలనుగొని స్వతంత్రులఁ జేసినంత పుణ్యము లభించును.

(4) భర్త సెలవు పుచ్చుకొని దానము చేసినచో ఇరువురకు పుణ్యము లభించును.

(5) స్త్రీలు తమ భర్తలకు శ్రద్ధతో సేవయొనర్చిన కాబా యాత్ర యొనర్చిన పుణ్యము లభించును.

(6) గృహకార్యములందు భర్త భార్యకు సాయపడిన పేదలకు దాన ధర్మ మొనర్చినంత పుణ్యములభించును.

(7) పాయిజామా ధరించిన స్త్రీపై దేవునియొక్క అనుగ్రహములు వర్షించును.

(8) గృహిణి ఒక పుణ్యకార్యము గావించినయెడల 70 మంది దైవభక్తులు సల్పిన పుణ్యకార్యముల యంత ఫలము దంపతులకు లభించును.

(9) ఏ యువతిని తన భర్త ప్రేమించునో ఆమెయే స్త్రీలయందు శ్రేష్ఠురాలు.

(10) భర్త యింట ప్రవేశించినపుడు స్వాగతము అని మధుర వాక్యములతో ఆహ్వానించిన యామెకు ధర్మయుద్ధము చేసినంతటి పుణ్యములభించును.

(11) బిడ్డపుట్టిన తర్వాత పాలుత్రాగుట మానుకొనువఱకు (2 ½ రెండున్నర సంవత్సరములవఱకు) సేవచేసిన దైవ

విధేయత ఇస్లాము ధర్మప్రచార మొనర్చినంత పుణ్యము లభించును.

12) తన బిడ్డకు తనపాలుత్రాపి వయను వచ్చినపుడు పాలు త్రాగుటను మానిపించిన దేవదూత సాధుసాధు (షాబాష్) అని ప్రశంసించును. ఇట్లు పలుకును "నీవు పసి బిడ్డ సేవచేయుటవలన దేవుఁడు నీపట్ల సంతోషించెను. నీ పాపములన్నింటిని పూర్తిగ క్షమించి యున్నాఁడు.

13) భర్త తన యూరియందు లేనప్పుడు భార్య అలంకరించుకొనరాదు. ఆయన వచ్చిన తర్వాత అలంక రించుకొని పతికి సంతోష పెట్టవలయును.

14) ఒకసారి అస్మాబిన్తె యజీద్ అన్సారియా (రజి) గారు ప్రవక్తగారి సన్నిధికివచ్చి యిట్లు విన్నవించిరి. ప్రభూ! స్త్రీలందరు కూడి నన్ను తమకడకు రాయభారము పంపిరి.

(1) పురుషులు జుమ్మా సమాజును జమాఅతుతో సల్పుదురు.

(2) ప్రతిదినము ఐదుపూటలు సామూహిక ప్రార్థనలను సల్పుదురు.

(3) రోగులను దర్శింతురు.

(4) జనాజా సమాజునందు పాల్గొందురు.

(5) కాబాయాత్ర చేయుదురు.

(6) ఉమ్రా నిర్వర్తింతురు.

(7) ఇస్లాము ప్రభుత్వము యొక్క హద్దులను గాపాడి వివిధ పుణ్యములను సంపాదింతురు స్త్రీలు ఈ పుణ్యకార్యములు చేయరు. పురుషులకు అధిక పుణ్యసంపాదన వలన ఉన్నతోన్నత పదవులు లభించుచున్నవి. స్త్రీలకు ఈ పుణ్య సంపాదనపు ద్వారాలు బొత్తిగ లేవు. ఇది న్యాయమా ? అని ప్రశ్నించిరి.

ప్రవక్తగారు ఆ ప్రశ్నలకు మిక్కిలి సంతోషపడిరి. మఱియు ఆమెకు ఇట్లు సమాధానము నొసంగిరి. స్త్రీ భర్తను సంతోషపెట్టుటకు తాను అలంకరించుకొనవలయును. అతనికి విధేయురాలై సేవచేయవలెను. అట్లు చేసినయెడల పైన వివరింపబడిన సమస్త పుణ్యమూ స్త్రీలకందఱకు లభించును.

## పుణ్యవతియగు పత్ని ప్రశంస

దైవభీతి, ప్రవక్తగారి విధేయత, నమాజు సల్పుట ఉపవాసముండుట, ధనికురాలైన దానధర్మ మొనరించుట, కాబాయాత్ర చేయుట, భర్తను సేవించుట, అత్తమామలను తలిదండ్రులతో సమానముగ భావించి గౌరవించుట ఆడిన మాటతప్పకుండుట, సత్యము పలుకుట, చాడీలు చెప్పకుండుట పాతివ్రత్యమును కాపాడుట, వృధాఖర్చు చేయకుండుట, పర్దా ధర్మమును పాటించుట, భర్త సంపాదించిన ధనమును కాపాడుట, అతని యనుమతి లేకుండ ఖర్చు పెట్టకుండుట, సుస్వభావము కలిగియుండుట, ముఖమున ఎల్లప్పుడును చిఱునగవును కన్పింపచేయుట, తనకంటె పెద్దలవట్ల మర్యాదనుచూపుట పిన్నలను ప్రేమించుట, దుర్భాషలనాడకుండుట, భర్తను తన

కోరిక లందీర్పుమని బలవంత పెట్టకుంచుట, సుందర రూపము నకు తోడు సుందర కార్యములుకూడ ఆమె యాచరణము నందుండవలయును, మహరును తక్కువగ నిర్ణయింపవల యును వంధ్య అనగా గొడ్రాలు కాకుండుట, కన్యగ,ఆరోగ్య వతిగా నుండవలయును.

ప్రస్తుత కాలమున పెండ్లికూతురునందు ఈగుణముల, ఈ లక్షణముల చూచుచున్నారు. వానిని వివరముగ వ్రాయు చున్నాము. గానమును గూర్చిన జ్ఞానమున్నదా? నృత్యము చేయుఁగలదా? గోషాధర్మమును తిరస్కరించి పరపురుషుల వెంట బజారులందు, ఉద్యానవనములందు వినోదముగ తిరుగు చున్నదా? సినిమాలను, నాటకములను, సర్కసులను తమాషాలను చూచుచున్నదా? వీని నన్నింటిని దైవభక్తులు నిషేధించియున్నారు.

అకస్మాత్తుగా మనదృష్టి పర స్త్రీపై పడిన తక్షణమే మఱలించుకొనవలయును. రెండవ మారుచూడరాదు. తన తల్లితో, అక్కచెల్లెలితో సమానముగ భావింప వలయును. ఇస్లామునందు అన్నివేళలు శుభకరములు సమయములకు మంచిచెడ్డలు లేవు బిస్మిల్లాః పఠనముతో ప్రారంభించిన కార్యములన్నియు శుభకరములగును.

## వివాహమునకు నిషిద్ధలగు కన్యలు

22) మీ తండ్రులు పెండ్లాడిన స్త్రీలను మీరు వివాహ మాడకుఁడు. కాని ముందుగడచినది (క్షమింపబడినది) నిశ్చ

యముగ సిగ్గు లేనిపని. దుర్మార్గము-చాలా అసహ్యకార్యము ఇస్లామునకు పూర్వము అరబునందు తండ్రి మరణించినచో అతని కుమారులు తమ కన్నతల్లినిదప్ప మిగిలిన సవతితల్లులకు తామె పెండ్లియాడుచుండిరి. దేవుఁడు వానిని నిషేధము గావించియున్నాఁడు. అట్లు పెండ్లాడుట సిగ్గులేనితనము అందు వలన దేవుని కోపమునకు పాత్రులగుదురు. ఎందులకనగా ఇది మిక్కిలి అసహ్యకర కార్యము. దుర్మార్గము. ఇస్లాము రాకకు పూర్వము అట్లు పెండ్లియాడిన ఘటనములున్నను వాని నిఁకవదలిపెట్టుఁడు. అట్లు వివాహమాడరాదు.

23) మీ తల్లులును, మీ కూతుండ్రును, మీ అక్క చెలియండ్రును, మీ మేనత్తలును. మీ తల్లుల అక్క చెలియండ్రును, అన్నదమ్ముల కుమారితలును. అక్కచెలియండ్ర కూతుండ్రను. మీకు పాలు త్రాపిన (దాది) తల్లులును, పాల వరుసలోనైన అక్క చెలికుండ్రు అనగా దాది కూతుండ్రును మీ భార్యల తల్లులను, మీరు సంబంధముంచిన మీ పత్నుల కూతుండ్రను, మీ రక్షణయందుండు వారును. మీ పెండ్లికి నిషేధింపబడినవారు, మీరు ఏ స్త్రీలతో గృహస్థ సంబంధము నిర్వహింపరో అట్టివారి కూతుండ్రను వివాహమాడుట మీకు దోషము గాదు, మీ కుమారుల భార్యలు మీ వివాహమునకు నిషిద్ధలు ఇద్దరు అక్క చెలికుండ్రను వివాహమాడుట సైతము నిషిద్ధము ఈ విషయమున సహితము పూర్వము గడచినది. క్షమింపఁబడినది. నిశ్చయముగ దేవుఁడు క్షమాపూర్ణుఁడు దయాళువు-

(ఖురానెషరీఫ్-కాండము 4 వాక్యములు 22-23)

దేవునకు సాటికల్పించు (నాస్తిక) స్త్రీలను వారు విశ్వసించు నంత వఱకు మీరు పెండ్లియాడకుడు అవిశ్వాసవతియగు స్త్రీ మీకు ఎంత మెప్పుగూర్చిన, నిశ్చయముగ విశ్వసించు యిస్లా మును గ్రహించిన బానిసపడుచు శ్రేష్ఠురాలు. అవిశ్వాసుల కొసంగి విశ్వాసవతియగు స్త్రీని పెండ్లిచేయకుఁడు. మీకు అవిశ్వాసి నచ్చినను అతనికంటె ధర్మవిశ్వాసియగు దాసుఁడు శ్రేష్ఠతరుడు. అవిశ్వాసులు విశ్వాసులను నరకము త్రోవకు ఈడ్తురు. అల్లాహుతఆలా తన భక్తుల బోధలను గ్రహించుటకై విశదముగ తన సూచనలను వారికి దెల్పుచున్నాడు. (ఖురానెషరీఫ్ కాండము 2 సూరయె బఖరా-వాక్యము 221)

## సంతాన నిరోధము

పేదరికమువచ్చును అనుభయముతో మీరు బిడ్డలను చంపకుడు, మేము వారికిని మీకును ఆహారమొసంగుచున్నాము నిశ్చయముగ వారిని చంపుట ఘోరపాతకము. (సూరయే బనీయిస్రాయీల్ వాక్యము 41. కాండము 15) సంతాననిరోధము దేవుని యుద్దేశమునకు విరోధము. దేవుడు సంతానము కొఱకే వివాహమును నిర్ణయించి పుణ్యకార్యముగ ఆజ్ఞాపించియున్నాడు, నవీన సంతాన నిరోధమును ఆచరించువారు క్రొత్త క్రొత్త రోగములకును. సామాజిక కష్టనష్టములకు పాలగుచున్నారు. స్త్రీ గర్భమునందు పురుషుడు వీర్యసేచన మొనర్పదగును. అట్లుచేయక బయట నిషేకమొనర్చుట మంచిదికాదు. భార్య సెలవు పుచ్చుకొనక అట్లుచేయుట నిషేధమని శిష్యులు ప్రశ్నించినప్పుడు ప్రవక్త గారు తెల్పియున్నారు.

## వివాహము వలన కలుగు ఇక్కట్లు

1) భార్యయు పిల్లలను గలవాడు ధర్మసంపాదన చేయలేడు. అధర్మసంపాదనమును తన కుటుంబమునకు తిని పించుట పాపకార్యము, తన గృహిణి కాంతను పూర్తిచేయు టకు లేనిపోని యధర్మ కార్యములొనర్చును తీర్పుదినమునందు మానవుని అతని భార్యబిడ్డలు పట్టుకొందురు. మఱియు అధర్మ సంపాదనమును తెచ్చి తినిపించినందులకు-ఎందులకట్లు చేసితివని అడుగుదురు. వాడు నరకశిక్ష పొందును.

2) కుటుంబము వారు కష్టనష్టముల కలిగింతురు. మానవుడు తన గృహరాజ్యమునకు ఒక రాజు. గృహిణి ఒక రాణి. పిల్లలే ప్రజలు. కావున గృహ యజమానుడు వీరిని గూర్చి ప్రశ్నింపబడును.

మిమ్ములను మీరు-మఱియు ఆలుబిడ్డలను నరకాగ్ని నుండి కాపాడుమని దైవాజ్ఞయున్నది. ఈ బాధ్యతను నెర వేర్చుట చాల కష్టకార్యము.

3) ఆలుబిడ్డలు దైవప్రార్థనలందు మానవుల నాటంక పరుతురు. లౌకిక ప్రపంచ కార్యములందు నిమగ్ను నొనర్చుటకు ప్రయత్నింతురు.

4) పురుషుడు ఆలుబిడ్డలకొఱకు లోభియైపోవును.

5) పరలోక పుణ్యసంపాదనమునకు ఆటంకపరతురు. బ్రహ్మచారిగ నుండుటకంటె గృహస్థుడుగ నుండుట చాల కష్టతరకార్యము.

6) వీని నన్నింటిని సహించి సన్మార్గమున నడచుట యందు మహత్తరమగు మహాత్వమున్నది.

: సమాప్తము :

یہدی ولا یباع

إدارة أوقاف

ح عبدالعزيز الراجحي

# أهمية الزواج في الإسلام

بلغة تلغو

تأليف

مولانا قاري سيد نور الله

طبع على نفقة إدارة أوقاف

صالح بن عبدالعزيز الراجحي

غفر الله له ولوالديه ولذريته ولجميع المسلمين

www.rajhiawqaf.org